[illegible] Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము [illegible] శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంపుటము ౭ | [illegible] 3-9-32 | సంచిక ౭౪

హైదరాబాద రాష్ట్రమున

పొగాకు పంట

జే, సి. పియర్సు గారి

వ్యాసమునకు అనువాదము.

మహా ఘనత వహించిన నిజాం ప్రభుత్వము వారు తమ రాష్ట్రములోని పొగాకు పంట పరిశోధనకై [illegible] సంవత్సరమున, శ్రీయుత జే. సి. పియర్సు దొరగారిని, నియమించిరి. వీరు ఇంగ్లాండు వ్యవసాయిక శాలలలో శిక్షణపొంది రి. ఇరువది సంవత్సరములనుండి, హిందూస్థానము నబిహారు; గుంటూరు; దుండిగల్లు; తిరుచినాపల్లి; సేలం; కోయంబుత్తూరు; పడమర సముద్రతీరము, మరియు బర్మా ప్రాంతములందు, అనేక పరిశోధనలు గావించి, పొగాకు పంట విషయమై మంచి యనుభవము సంపాదించియున్నారు. వీరి క్రింది విధముగ వ్రాయుచున్నారు.

"భారత దేశమున పొగాకు పంట"

భారతదేశమందు, మొదట దక్షిణ ప్రాంతమున పొగాకు వాడినట్లు తెలియుచున్నది. ఇరువదియైదు, సంవత్సరముల తరువాత మిగత ప్రాంతములు [illegible] సంవత్సరమున, పొగాకు వాడుక విశేషమైనందుకు, జహాంగీరు పాదుషా గారు, పొగాకును వాడకూడదని శాసించిరి. ఇప్పటికి కూడ, సిక్కులు మరికొన్ని జాతుల వారు, దీనిని వాడరు. భారతదేశపు [illegible] కోట్ల జనసంఖ్యలో, [illegible] సంఖ్యాకులు, పొగాకును, పొడుము, పొగ, తమ్ములము; మూడు విధములుగ వాడుచున్నారు. [illegible] మరియు, [illegible] సంవత్సరములలో, భారతదేశమందు [illegible] లక్షల యకరములపైన పొగాకును పండించిరి. పంట యకరమునకు, [illegible] పౌండ్లనుండి, [illegible] పౌండ్ల వరకు అంచనా వేయబడెను. ప్రపంచమందితర భాగములకన్న భారతదేశమందే, ఎక్కువ యెకరములపై పొగాకు సిస్తుగావి పండుచున్నది. మొత్తము పంటలో ప్రతిశతి [illegible] వంతు, భారతీయులే పండించుచున్నారు. కాని పంటకు సమానమైన ఫలితము వ్యాపారమందు కనుపట్టలేదు. దీనికి ము

ఖ్యకారణమొకటి కలదు. ఇక పదవాను యాకు మిగుల నలుపారంగులుగలదిగను, దళసరిగను, మతి యెక్కువ ఘాటుగలదిగ నుండును. ఈ పొగాకు, పొడుము హుక్కా, బీడీ, గొట్టము, ప్రసూతము [illegible] డబడు, తక్కువ ఘాటుగల సిగరెట్లకు పనికివచ్చుట లేదు.

హైదరాబాదు రాష్ట్రమున పొగాకు

ఈ రాష్ట్రమున చాల వేల యకరములు పొగాకు సాగు యగుచున్నది. దాదాపు ప్రతి పల్లెకును కూడ పొగాకు పండుచున్నది కొన్ని చోట్ల అక్కడి గ్రామ యవసరములకే సరిపోవుచున్నది. మరి కొన్ని గ్రామములవారు ఇతర ప్రాంతములతో పొగాకు వ్యాపారము కూడ సలుపుచున్నారు. సంవత్సరమున ప్రతి యెకరమునకు ౭౫౦ పౌండ్ల పొగాకు తయ్యారగుచున్నది దీని వెల ప్రతిపౌండుకు రెండణాలు. పొగాకు అన్ని రకముల భూములందును అనగా నల్లని యెఱుపుగల, బీదర జిల్లాలోని కోహీరు, కావేలి ప్రాంతమున బూడిద వన్నెగల ఇసుక నేలలుగల [illegible] మరియు రేగడి నేలలుగల ఓరుగల్లుజిల్లాయందు పండుచున్నది. చాలవరకు పొగాకు వానాసపంట కేవలము సెప్టెంబరు అక్టోబరు నెలల వర్షములపై ఆధారపడి పండింపబడుచున్నది. మరికొంత నవంబరు, డిసెంబరు మాసములందు బావి పొగాకు నారు నాటి బావుల నీటి తోడుట ద్వారా పండింపబడుచున్నది.

ముఖ్యముగ రాష్ట్రమందు పొగాకు బీడీలకు చుట్టలకు మరియు తినుటలకు వాడబడుచున్నది. హుక్కా, పొడుము, సిగరెట్లు [illegible] యందులకు వాడే పొగాకు చాల తక్కువ. బీడీలు, తునికయాకులో పొగాకు పొడిచే చేయబడును. బీడీలకువాడు పొగాకు పునాసపంటదైయుండును ఇట్టియాకును ఎక్కువ ఘాటుగా కోసి [illegible] అరవేయుదురు తరువాత [illegible] చిన్న చిన్న ముక్కలుగ జేసి ఇండ్లలో [illegible] వేయుదురు. దీని పొడిచేసి బీడీలకు వాడుదురు. [illegible] పొగాకుతో తయారైన బీడీలు [illegible] ఇవి [illegible] రూపాయలకు అమ్మబడుచున్నవి. [illegible] కూడ బీడీలను చేయుదురు. కొన్ని గ్రామములందలి [illegible] స్త్రీలచే పిల్లలచే బీడీలను చేయించి యితర ప్రాంతములకు పంపుచుందురు. ప్రతిసంవత్సరము [illegible] వరకు రాష్ట్రమున పండు పొగాకు బీడీలకే యుపయోగించబడుచున్నది. జనులు తినుటలకు [illegible] తీపి, [illegible] గల ఆకును కొనుచుందురు. ఇది మిక్కిలి విలువగలది కోహీరు కావేలి ప్రాంతములందు పండు పొగాకు ప్రత్యేకము [illegible] సేవించుదురు. [illegible] పొగాకు [illegible] సున్నము [illegible] తో సహా తినుచుందురు

చుట్టలకు ఉపయోగించబడు పొగాకు విశేషముగ [illegible] జిల్లాలో పండుచున్నది ఇట్టి పంటకు [illegible] మొదటినుండి తుదవరకు [illegible] చెందును. మోటలద్వారా నీరు పారింపజేసిన [illegible] కు కర్చు ఎక్కువైనను [illegible] ఫలించుటచే నష్టముండనేరదు. ఆకు పక్వమునకు రాగానే చెట్లనుండి [illegible] పందిళ్లలోనైన [illegible] బాగుగా [illegible] వేలాడదీయుదురు [illegible] మూడు వారములలో ఆకు ఎండిపోవును. తరువాత ఆకులను చీల్చి [illegible] ఈనె [illegible] ఒండు మాసములవరకు

యుక్తమైనది [illegible] తయారైనది [illegible] నాటికి [illegible] రెండుమూడుమాసముల [illegible] వేయవలెను.

పొగాకు యభివృద్ధికిగాను పరీక్షలు గావింపుట

[illegible] వ్యవసాయశాఖవారి [illegible] పొగాకు పరదేశమునుండి రక్షించుటకుగాను, ఇక్కడనే, తయారుగుటకు ప్రయత్నములు గావింపబడు చున్నవి ప్రస్తుతము నాటుగును [illegible] ఎన్నియో రకముల యాకు విత్తనము వేయుబడి యున్నవి. ఇట్టి యాకును, తగినరీతి పాతను చేసిన తరువాత [illegible] పరీక్షింపబడును ఈ విత్తనములను కొందరి వ్యవసాయదారుల కూడ పంచవలెనని వీరు పండించియాకు కూడ పరీక్షింపబడును

౧. భారతదేశమందు, ఏ ప్రాంతముగూడ శ్రేష్ఠమైన సిగరెట్టుకు వాడబడు మరియు పరదేశమునుండి దిగుమతియగు „వర్జీనియా" యాకుతో తులతూగుయాకు [illegible] పండించలేదు. „వర్జీనియా" యాకుపై ప్రతి [illegible] దిగుమతి సుంకము వేయబడు చున్నది. రాష్ట్రమందు వివిధ రకముల భూమియును, వీనికి తగిన శీతోష్ణ పరిస్థితులు మరియు వ్యవసాయ శాఖవారి శ్రద్ధచూపి, త్వరలోనే వర్జీనియా పొగాకు పరిశ్రమ ఫలించగలదనే నమ్మకము కలదు. ఇట్టి పంట రాష్ట్రమునకు మంచి యాదాయ [illegible] నుండును

ఈ యాకు వారికి వరిపంట ప్రత్తినము శ్రేష్ఠమైన పొంగల [illegible] యింకను చేయువలసి యున్నది

౨ సిగారుచుట్టల పొగాకు యభివృద్ధి గావింపబడు చున్నది.

౩ [illegible] ద్వారా ప్రస్తుతము పండు చుట్టల పొగాకు [illegible] చేయుచున్నారు [illegible] పొగాకు [illegible] వ్యాపారుల వద్దనుండి [illegible] పరీక్షింపబడు చున్నది

౪ పొగాకు, [illegible] జనులలో ఎక్కువైపోయినది కనుక [illegible] చాల యెక్కువగాను ఉపయోగింపబడుచున్నది

౫ పొగాకు [illegible] [illegible] [illegible]

[illegible] పొగాకు [illegible] పెట్టిన [illegible] పండ్ల [illegible] చిన్నచిన్న పండ్ల [illegible] బాగ వృద్ధికి వచ్చును

పొగాకు "పంట" - "పాదము" నారుమడ్లు

౧ నారుమడ్లకు యేభిన్నమైన నీరు యుండవలెను ఇవి నీటికి మరియు, నారు వేయుటయునికి సమీపమున నుండవలయును

౨ నారుమడ్లకు భూమిని రెండుసారులు బాగదున్ని గడ్డి గాదము, వేరులు లేకుండ [illegible] వలయును

౩ మడ్లు గజవారు యంగుళముల వెడల్పుండవలయును [illegible] అడ్డగజము భూమిని కొలువవలెను విడువవలయును కొలుగల [illegible] ఇవి కొలువలకన్న ౭. ౮ అంగుళము లెత్తుగ నుండి నీరు పారుట కనుకూలమగును.

౪ మడను చదరము చేసి పెద్దలను పగలగొట్టి రాళ్లను తీసివేయ వలయును

౫ మడ్లపై ౫. ౬ అంగుళముల మందము, చెత్త వేచి బాగ కాలవలయును భూమి [illegible] తడిగ నుండిన రెండుసార్లు కాలువవలయును ఇట్లు కాల్చుటవలన, చిన్నచిన్న గడ్డి గాదము వేరులు, చీమలు, కంచలిపురుగు మొదలయినవన్నియు, నశించిపోయి, భూమికి [illegible] నిచ్చును

౬. పొగాకువిత్తనము చాల [illegible] విత్తనము ఒక తోలిరు [illegible] భూమి [illegible] సరిపోవును విత్తనము [illegible] విత్తనము చల్లవలయును [illegible] విత్తనము [illegible] విత్తనము చల్లిన [illegible] విత్తనము మొలక [illegible] విత్తనము మొలక [illegible]

౭. పుష్పములోనియములను వెంటవెంట తీసివేయవలయును

౮. నారు నగను తయారైనది వేసినపుడు [illegible] ఒకటిరెండు మొలక [illegible] మొలకలన్నియు చనిపోవును కనుక [illegible] మానివేయవలయును. ఎండిన మొలకలను తీసివేయవలయును [illegible] బాగ [illegible] కలుగుచుండును.

౯. [illegible] పొగాకు మొలకలపై [illegible] మడ్లపై చల్లవలయును

నారు వేయుట

౧ విత్తనము వేసిన [illegible] దినములకు నారు తయారగును [illegible] తెలియని యుక్కడి శీతోష్ణపరిస్థితు [illegible] వీనినన్నిటిని గమనించినారు [illegible]

౨ పొగాకు [illegible] కనుక యన్నివిధముల నేలమీదను పండుచుండును ఎంత సారములేని భూమియైన [illegible] పొగాకు పండును [illegible] పండురంగుగల పొగాకు [illegible] చాల విలువగల [illegible]

౩. పొగాకునాటుభూమిని [illegible] రెండు [illegible] బాగ [illegible] పొలము [illegible] ౫౦౦ పౌండ్లు [illegible] ౫౦౦ పౌండ్లు [illegible]

౪ [illegible] నారునాటుటకు శ్రేష్ఠమైన సమయము [illegible]

౫ [illegible] ఒకప్రాకారము [illegible] చెట్టుమొక్క [illegible]

౬ పొగాకుపైర [illegible] చాలవరకు విరిగిపోవును [illegible]

వలయును.

౭. సిగరెట్టు [illegible] పొగాకుపైరు [illegible]

౮. సిగరెట్టు పొగాకు [illegible]

౯. కొందరు [illegible] పొగాకు [illegible]

పగలు పెద్దలు రాత్రి దొంగలు

ఎలిషనలు నగర మేజస్ట్రేటుగారి యెదుటకు 10 మంది సాధువులను పోలీసువారు విచారణకై తెచ్చిరి. « వీరు పౌడగిచు, ఎలిషు, ఎన్ని కొన్నలు. వారిపోయిం ముఖు వారికు రెండకు నోట్స్ గలకొట్టిములు గలిగి యుండిరి. పగలు పెద్దమనుష్యులు రాత్రిళ్ళు దొంగలు» అని ప్రాసిక్యూషను వారు చెప్పిరి.

« వీరు నిజముగా దొంగల సమూహమునకు చెందినవారు సంయుక్తరాష్ట్రములు, రాజపుటాన పంజాబులలో వీరు సంచరించుచుండిరి. కత్తులను, గొడ్డళ్లను, తదితర అపాయకరమైన ఆయుధములను వీరు తమవెంట ... పెంచుకొనుచు వీరి ఆడవారు ప్రజలను లాభముచేసి ముందు నమ్మకముగా ... గొలుసులు కొయుదురు. మేజిస్ట్రేటుగారు వీరి ఆరుగురు నాయకులయిన వారిని శిక్షించి, ఒక్కొక్కరికి ౧ సం॥ జైలు విధించిరి.

బాబూ రాజేంద్ర ప్రసాదుగారు

బాబూ రాజేంద్ర ప్రసాదుగారికి ఉబ్బసము (ఆస్తమా) చిరకాలముగ నున్నది. ఇటీవల వ్యాధి హెచ్చుగా నుండుటచే కలకత్తాలో డాక్టరు సోచ్ దాసుగుప్తగారు మందు యిచ్చుచున్నారు.

సర్ బ్రిజ్‌హోత్రనుతో, జిన్నా — వ్యాళో సంభాషణలు

రామస్వామయ్యరుగారు సర్ ఫిరోజ్‌సేథనాగారితోను సర్ బ్రిజ్‌హోత్రనుగారలతోను సంభాషించిరి.

మూడవ రౌండుటేబులు సభ ... రాజ్యాంగ విషయములను ... సేనా ... గారితో అత్యవసరముగా మాట్లాడి సంభాషణలు ... తెలిసినవి. 30 వ తేదీ ... నాడు ఉదయమునకే అయ్యరుగారు ... లో పూనాకేగి, గవర్నరుగారితో సంభాషించెదరు.

సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు

... వాదములతో ... సంభాషించుట ... రాజకీయముగా ... తలచినను ... రామరాజ్య ... ములలో ... జరుపనే ... యని రామస్వామయ్యరుగారు తెలిపిరి.

కాశీవిశ్వ విద్యాలయమునకు వైస్యచాన్సలరు రాజీనామా

కాశీహిందూ విశ్వవిద్యాలయమునందు వైస్‌ఛాన్సలరుగా నున్న శ్రీయుత హరిగోవిందుగారు పదవికి రాజీనామా నిచ్చి శ్రీయుత గోవిందాశ్రీనివాసకు కోరినడిపి ... కాంగ్రెసు ... బోధకాలమును స్వీకరించిరని తెలియుచున్నది. శ్రీవత్సావారు ప్రస్తుతము ... లో నున్నారు. వీరి విచారణ జరుగుచున్నది.

చిరుతపులులు రయిలుబండిలో ఊపిరి ఆడక చనిపోవుట

బాగుగ పెరిగిన రెండు చిరుతపులులు గ్వాలియరునుండి దక్షిణదేశమున నొక జంతుశాలకు గొంపోబడుటకుగాను (గాంటుట్రంకు ఎక్స్‌ప్రెస్సు) తో గత శనివారము రాత్రి సాన్నపుకి తేబడినపుడు సెంట్రలు స్టేషనులో ఆచిరుతపులులు రైలు నుండి దింపబడిన తోడనే చనిపోయెను. గాలి బాగుగ చొరబడకుండునట్లు బోనుతో నుంచబడి యుండినందున ఊపిరి ఆడక చనిపోయెనని తెలియుచున్నది.

తంతివార్తల రేట్లను హెచ్చింప నుద్దేశించుట

పోస్టు టెలిగ్రాఫ్ శాఖాపరిపాలనలో ఆదాయమునకంటె వ్యయము హెచ్చుటవల్ల పత్రికల కంపబడు తంతివార్తలకుగూడ సాధారణ తంతివార్తలకు నిర్ణయించు రేటు వసూలుచేయవలెనని పోస్టు టెలిగ్రాఫు శాఖాధికారు లుద్దేశించి యున్నారు.

పత్రికా సంపాదకులు ఇట్టి హెచ్చింపును అభ్యంతరించుటకై సంకల్పించి యున్నారు.

జపాను వస్త్రముల దిగుమతి

తగ్గించుటకై గవర్నమెంటు ప్రయత్నములు

జపాను వస్త్రములు అపారముగా యీ దేశమునకు చౌక ధరలకు దిగుమతి యైయితర వస్త్రముల అమ్మకమును తగ్గించి వేయుచున్నవి. గనుక సదరు జపాను సరకుల దిగుమతి నింకెమాత్రము తగ్గించుటకై ఆలోచించెను. గవర్నమెంటువారు అమలు పరచెదరనియు, వర్తకసంఘముల కోరికల ననుసరించియే యిది అమలుపరచ బడునని యూహింపబడుచున్నది కాని, సుంకపు వ్యాపార సుంకములనట్టిమును గవర్నమెంటు వారు అమలుపరచెదరనియు, ఇంగ్లీషువారియొక్క అనుమతి లేకయే జపాను వ్యాపారము పై నిషేధ చట్టమునను సరించి నిషేధింప వచ్చుననియు తెలియుచున్నది

ప్రొఫెసరు ... బ్రహ్మయ్యగారి నిర్యాణము

చెన్నపురి పచ్చయప్ప కళాశాలయందు ఆంగ్లభాషాధ్యాపకులుగ నుండిన ప్రొఫెసరు ... బ్రహ్మయ్యగారు గత శనివారము ఉదయము 6-30 గంటలకు జనరలు హాస్పిటలులో మరణించిరి.

క్రైస్తవ విద్యార్థులను 68 మందిని అరెస్టుచేయుట

27 8 33 వ తేదీ ఉదయం సుమారు 10 55 గంటలకు ... విద్యార్థులు కొందరు హాస్టళ్లను, ... హాస్టళ్లను విడిచి గుడివాడ శాఖ వద్దకు ... మిఠాయి దుకాణము వద్దకు వచ్చి మిఠాయి ముట్టుకోగా దుకాణదారుడు కోపపడెననియు, అంతట విద్యార్థులు దుకాణదారుని ... 147 ఐ. పి. సి 323 426 సెక్షనుల ప్రకారము 68 మందిని అరెస్టుచేసి తాలూకాసబ్‌జెయిలులో యుంచిరనియు ఆరోపింపబడెను, విద్యార్థులందరు జామీనులు తెచ్చుకోగా అందరిని జామీనులమీద విడుదల చేసిరి.

తామ్లుక్ ప్రజలపై అదనపు పన్ను

రూపాయి చౌకీదారి పన్నుకు ... రూపాయలు అదనపు పన్ను

... పోలీసు స్టేషనులో అధికముగా పోలీసులను పెట్టినందుకు ఆ పోలీసుస్టేషను క్రింద పన్నులు నిచ్చు జనముపై రూపాయి చౌకీదారీ పన్నుకు రూ ౨-౦-౦ అదనపు పన్ను విధింపబడినది

పతాకోత్సవము జరుప ప్రయత్నము

ఢిల్లీ క్వీన్సుగార్డనులో పతాకాభివందనోత్సవము జరుప యత్నించిన 6 గురు శాంతిసైనికులు పోలీసులచే వెడలగొట్టబడిరి. ఎవ్వరును అరెస్టుచేయబడి యుండలేదు.

పిచ్చివి ముక్కు, నరికివేయుట

వేశ్యకు ౫ సం॥ కఠిన ఖైదు

నార్తువెస్టు రైల్వే యుద్యోగి అబ్దుల్‌రషీదు అను నతడు నొక వేశ్యతో కాలముగడుపుచుండెను. దానిపేరు కుర్షీదు ఈమె ... గతించిన తర్వాత కొంతకాలము వృత్తిచే పొట్ట పోసుకొనెను తర్వాత రషీదుమీద మక్కువ గలిగి అతనితో యుండెను. అతని తన్ను వివాహమాడుమని బలవంత పెట్టెను. రషీదు అందులకు సమ్మతింపకుండుట కుర్షీదు రాత్రివేళ అతనిముక్కు నరికివేసెను. ఈ నేరమునకు కుర్షీదుకు ౫ సం॥ కఠిన కయిదు విధించిరి.

దీపావళిపండుగ స్వదేశీసభ

... బొంబాయి దీపావళి పండుగకు ప్రజలు స్వదేశీ వస్తువులను ముఖ్యముగ స్వదేశీ వస్త్రములను మాత్రమే కొనుటకు తీవ్రముగు ప్రచారము సలుపుటకుగాను నగరములో నొక ప్రత్యేక సంఘము యేర్పాటు చేయబడినది ఈ ప్రచారమునకు అనుసరింపబడు మార్గమేమనగా ప్రతిగృహమును దర్శించుట, బహిరంగసభలు, కరపత్రములు, పోస్టర్లు, మేజికు లాంతరు ప్రదర్శనములు ... ప్రకటనలు, ఖద్దరు వస్త్రములు, స్వదేశీవస్త్రములు, యితర స్వదేశీ వస్తువులను, వీధులలో అమ్ముట

ఇట్టి సంఘము లీ రాష్ట్రమందంతటను కూడ యేర్పాటు చేయబడి గ్రామ ప్రాంతములందు కూడ ప్రచారము సల్పబడును

శ్రద్ధానంద ట్రస్టువారి ప్రచారము

50 మంది క్రైస్తవమతావలంభికులు

శ్రద్ధానంద ట్రస్టువారు హిందూమత వ్యాపకమునకై తీవ్రప్రచారమును సలుపుచున్నారు వీరిలో ముఖ్యులు లాలాలు, ... వారి కృషి ఫలితముగ క్రైస్తవ మతావలంబకులలో 15 కుటుంబములవారు సుమారు 50 మంది హిందూమతమును స్వీకరించిరి. ఇది ... జిల్లాలో ఆనపిడ గ్రామములో జరిగినది.

ఉస్మానియా విశ్వవిద్యాలయ భవన నిర్మాణము

సయ్యదుఅలీరజా సాహెబు బి ఏ బి యస్. సి. (ఆనర్సు) ఉస్మానియా సర్వకళాశాల భవన నిర్మాణమునకు సూపరింటెండింగు ఇంజనీరుగా నుండునట్లు స్థిరీకరింపబడుటవలన, యీ భవననిర్మాణమునుగూర్చి కడు దీర్ఘకాలమునుండియుండిన బిన్నాభిప్రాయములన్నియు పటాపంచలైనవి సుఖదాయకమైన నూతన వత్సరమునకిది యొక శుభసూచకము. ఈ భవనమునకు తగిన సప్లానలను దెచ్చుటకు వివిధదేశ పర్యటనము గావించిన యింజనీరులతో సయ్యదుఅలీరజా సాహెబుగారొకరు. వీరు యింజనీరు ఉద్యోగము వహించినపిదప, డిల్లీలోని నైజాముగారి గంభీరమైన భవనము నిర్మాణము గావించియుండిరి. ప్రస్తుతపు ఇంజనీరింగు కాలేజని నెలకొల్పుటకు వీరుపలుతె[illegible] ల పరిశ్రమ గావించిరి

ఈ భవన నిర్మాణమునకు ఇంజనీరింగు ప్రాజెక్టుపనులయందు దారితేరి నైపుణ్యత వహించిన వారేతోడ్పడగలరు. అందుంజేసి నైజాము సాగరునందు పనిజేసినవారి కెందరికిందు ప్రవేశము కలదనియు, అట్లు ప్రవేశించుచున్నారనియు దెలియవచ్చుచున్నది

మఱొకవిషయము మన హైదరాబాదునందుగల నిరుద్యోగులకు పని గల్పింపవలయుననిన, యీ భవన నిర్మాణమున కనుగుణ్యమైన పనులలో ఏవోకొన్ని మాత్రము గుత్తేదారులకిచ్చి తక్కినవి సర్కారువారిద్వారా జరుపుటుచితము. గుత్తేదారు లధికమైనచో నుద్యోగస్థులకు పని యుండదు ముఖ్యముగా గచ్చుతయారుజేయుట గుత్తేదారుల కొసగరాదు. వారు స్వలాభాపేక్ష చేత యిసుకను విశేషముగా జేర్చియో, లేక సరియైనదికాక జిగిపీడిన చున్నము నకలిపియో గచ్చుత యారుజేసెదరు. అందుచేత నైజాము సాగరులో గచ్చు సర్కారువారిచే సిద్ధము చేయబడినది విద్యుచ్ఛక్తిచే గచ్చుదంగులు సర్కారువారిచే నడుపబడినవి. ఆగచ్చునకు పలుమారు యంత్రములద్వారా పరీక్షించుచుండిరి. గచ్చులోని మిశ్రితవస్తువుల పరిమాణము శాస్త్రసమ్మతముగా లేకపోయినచో కట్టడమునకు కీడు మూడును. అప్పానీవారు గుత్తేదారులకు కావలసిన రాళ్ళుచున్నము నీళ్లు కావలసిన స్థలములకు పంపుచూ వారికి సహాయమొసగుచున్నారు ఈ పొరబాటు నైజామునసాగరులో జరిగియుండినది చెతికందుబాటులోనికి వస్తువులన్నియు చేరినచో గుత్తేదారునితో పనేమున్నది. మంచి శిల్పకారులున్నచో, అనుభవజ్ఞుడైన మేస్త్రీ మంచిభవనములు కట్టించగలడు. పైగా ఇంజనీరులు ప్లానులచేతబట్టుకొని దినమంతయు కట్టుబడిదానమును చూచుచునేయుండుదురు. మొత్తమునకు గుత్తేదారులు తగ్గినచో నిరుద్యోగస్థులు తగ్గెదరు. కొంతవరకు పేదరిక మంతరింపగలదు.

(ఒ. వి.)

జుమ్మామసీదును రాజకీయసభలకై యుపయోగించుట

కార్య నిర్వాహక వర్గమువారికి ప్రభుత్వమువారి తోడ్పాటు

ప్రార్థనల కాటంకము కలిగించు ఉద్దేశ్యములేదు ఒక ప్రభుత్వప్రకటన యిట్లున్నది

జుమ్మామసీదులో జరుగు ప్రార్థనలకు డిల్లీవరిపాలకులు ఆటంకము కలిగించ దలచియున్నారనియు, మసీదును వశపరచుకొని, దానిని మూసివేయ సంసిద్ధులై యున్నారనియు వదంతిగా నున్నదని చీఫ్ కమీషనరుకు తెలియుచున్నది. ఇది శుద్ధ అబద్ధమని వేరుగా చెప్పనవసరములేదు మసీదు కార్యనిర్వాహక వర్గమువారి ఆజ్ఞలకు విరుద్ధముగా కొంతమంది మహమ్మదీయులు మసీదులో రాజకీయసభలను జరుపుట యెంత తప్పో, ఎంత అవమానకరమో తెలియజేయుటకు మాత్రము ప్రభుత్వమువారు గడంగియుండిరి

ఇట్టి సభలవలన పవిత్రదేవస్థానమునందు శాంతికి భంగముగూడ వాటిల్లినది కావున మహమ్మదీయుల మతాభిప్రాయములకు భంగములేకుండ కార్యనిర్వాహక వర్గమువారికి ప్రభుత్వమువారెట్టి సహాయము చేయగలుగుదురనియు, మహమ్మదీయులకు పవిత్రమైనట్టియు, ఢిల్లీ పౌరులకు ఆనందదాయకమైనట్టియు పవిత్ర జుమ్మామసీదులో రాజకీయసభలు జరుగకుండ యెట్లు చేయవలెనను విషయమును గూర్చియు విచారణ చేసియుంటిమి.

శ్రీమతి కృష్ణ నెహ్రూగారికి ఆరోగ్యము కలుగుట

పండిత మోతీలాల్ నెహ్రూగారి రెండవకుమార్తె

పండిత మోతీలాలు నెహ్రూగారి రెండవ కుమార్తెయగు శ్రీమతి కృష్ణనెహ్రూకన్యగారికి లక్నో జయిలులో చాల జబ్బు చేసినదని యిదివరకు తెలుపబడెను. ఇప్పుడు ఆరోగ్యము కలిగినది.

మదరాసు జెయిలునుండి స్త్రీలవిముదల

శ్రీమతులు పాతూరి రాసువమ్మగారు (నగరం) కొత్తి [illegible] (పట్నాయు) నాదెళ్ళ సీతారామమ్మ (గుణ్టూరు [illegible]), ఇ. మూడుమాసముల చొప్పున కఠినశిక్ష (సి క్లాసు) [illegible] ననుభవించి కొద్దిరోజుల [illegible] మదరాసు పెనిటెన్షియరీనుండి విడుదల చేయబడిరి. వీరు వేలూరు స్త్రీల జెయిలులో [illegible] మదరాసు జెయిలుకు మార్చబడి నచ్చిరి ఇంకను [illegible] ఆంధ్రస్త్రీలు మదరాసులో నున్నారనియు [illegible] రెండుమాసముల లోపున [illegible] నెలల తరువాత విడుదల యగుదురనియు చెప్పిరి. పై దేశసేవికలందరును కులాసగను ఆరోగ్యముగనే యున్నారు.

అంకోలాలో స్త్రీలకు లాఠీదెబ్బలు

ప్రభుత్వమువారికి సిస్తులను చెల్లింపనందులకు వాసర్ గ్రామములో ౫ యిండ్లు ప్రభుత్వమువారిచే సీలుచేయబడి యుండెను. ఈ నెల ౧౩ తారీఖున బొమ్మయ్య నాయకుగారి యింటిపై వాలంటీరులు దాడిచేసిరి ౭గురు స్త్రీ వాలంటీరులును ౫గురు పురుషులును ఊరేగింపులతో ఆయింటికిపోయి సీలు పగులగొట్టి అన్నము వండుకొని తిని నిద్రపోయిరి అంతవరకు జోక్యము కలుగజేసుకొనని పోలీసు రాత్రిసమయమున ఆయింటికి వెళ్ళి పురుషులను అరెస్టుచేసి అర్థరాత్రిసమయమున వదలివేసిరి

మరునాడు ఉదయము యింకా పోలీసులు వచ్చి బలవంతముగా స్త్రీలను బయటికి లాగిరి. ఇట్లు చేయుటలో స్త్రీలు తీవ్రముగా కొట్టబడిరని తెలియుచున్నది.

౯౦౦ మంది ప్రజలు ఒకతోట్టదతోటకు వెళ్ళి గుత్తకు యివ్వబడిన ఆ తోటలోని ౫౦ చెట్ల మొవ్వులను కోసివేసిరి అరెస్టులేమియు జరుగలేదు.

హిందూస్థానీ సేవాదళమునందు సర్దారగు యమ్ సి మార్తాండరావుగారు ౧౫ తారీఖున పోలీసువారివద్దకుబోయి వారివశమయ్యేరు. ఈ పన్నుల నిరాకరణోద్యమ ప్రారంభమునుండి ఆయన అంకోలాలో పనిచేయుచుండెను. ఆయన చెరసాలకు పోవుటకు యిది ౪ వ సారి.

గోలకొండ పత్రిక
అంగిరసనామసం॥ భాద్రపద బ॥ ౩
శనివారము

గస్తీ నిషాన్ ౭౩
యా డు మా ర్ల తో మ్మి ది
నె ల యు దా టి
ఖ చ న ము లై న ది

హైదరాబాదు స్వదేశీ

రాబోవు దీపావళి పండుగకు మన రాష్ట్ర ప్రజలు స్వదేశీ వస్తువులనే కొనునట్లు చేయుటకుగాను ప్రచారము సలుప నుద్దేశ్యముతో మన రాష్ట్రములో నొక నూతనసంఘ మేర్పడినటుల తెలియుచున్నది. వీరు యింటింటికిబోయి బోధించియు, బహిరంగసభలజరిపియు, కరపత్రములపంచియు, యత్ర్రీనేదీపములనుచిన ప్రకర్ణకములు నల్పియు, ఫలిములద్వారా ప్రకటించియు తమయుద్దేశ్యమును సఫలవంతముగ జేయదలచి యున్నారు.

ఇప్లు బ్రిటిషు యిండియాలోని ప్రజలు స్వదేశీ ప్రచారమునకై నిరంతరము కృషిచేయుచుండ మన రాజ్యమందలి ప్రజలు యుపేక్షించుచుంట నివేకచిహ్నము గాదు. శ్రీ శ్రీ నుహాసుకుల నిజాం ప్రభువు గారుకూడ ఈ ముఖ్యమనునకు ప్రతికూలురు గారని నాదినవరకే తమ యాశయమును దెల్పియున్నారు. తమ రాజ్యమందలి పరిశ్రమలన్నియు వృద్ధిపొందుటయు, తమ రాజ్యము యితర రాజ్యములసేవకులవలన బాధపడకుండుటయు నిరీక్షించుచున్నారు. దీనికికూడ యిష్టమైనదే. ఈ సంకల్పము నెరవేరవలయునన్న మనరాజ్యమందు తయారగు వస్తువులకు ప్రాముఖ్యమొసంగి ఇతర దేశముల వస్తువులను కూర్చినంత వరకు బహిష్కరించవలె, ముఖ్యముగా పలురకములు దిగుమతి యగుచున్నవి. కావున ఈ మహాకార్యమును నెరవేర్చుటకు హైదరాబాదు సంస్థాన ప్రజలుకూడ పనిగట్టుకొని తమ యథాశక్తి కృషి సల్పవలెనని నమ్ముచున్నాము.

శ్రీ నుహాసుకుల నిజాం ప్రభువుగారు తామే తమ జౌళీయందు నిత్యము గోలకొండ ఖద్దరు వాడుచున్నారనియు, హైదరాబాదు ప్రజలయందరు తమకి యభివృద్ధియందును నాకి అత్యంత శ్రద్ధాసక్తులు గలవనియు ప్రజలకు బాగుగానే తెలియును. దీపావళిలో మన హిందువులు వ్యయము చేయు నవంతు మురుగులో బడిపోవును. అంతేయు గొంటలో గలియునట్టిదే. హిందువులు శాస్త్ర విరుద్ధముగా నెటు ద్రవ్యమును మంటగలుపుచున్నారు. జపాను దేశములకు సహాయపడుటచేసె మనలేని గలిగించి, ఆరోగ్యములు చెడి, ప్రాణములకు హానిచేయని కలిగించు విదేశీవస్తువులు ఉపయోగించవలెనని ద్రవ్యమును ప్రతిసంవత్సరము వ్యర్థము చేయుచున్నారు. ఈ దీపావళి పండుగలలో టపాకాయలు (మిఠాయి బాణములు) కాల్చుట శాస్త్రమందేమియు లేదు. కావున హిందువులు లెక్కలేని తెలివితో తమ ద్రవ్యమును స్వదేశీ ప్రోత్సాహము చేయుదురుగాక!

ముఖ్యముగా జపానువంటి విదేశముల బట్టలపై వ్యయము చేయుచున్నారు, కాని దేశీ వస్త్రములు

స్థానికవార్తలు

సహాయము

సికింద్రాబాదులోని విఖ్యాత వర్తక శ్రేష్ఠులును విద్యాభిమానులునగు రావుబహద్దరు ముస్త్యాల వెంకటకృష్ణయ్యగారు ఈ క్రింది హైదరాబాదు పాఠశాలల సహాయార్థము నెలకు ఆయిదు మాసాయలచొప్పున పారితోషికము నియమించి మూడుమాసముల చందా ద్రవ్యము శ్రీ రాజాబహద్దరు వెంకటరామారెడ్డి ఓ బి ఇ కొత్వాలుగారి ద్వారా పంపియున్నారు

(౧) బాలికల ఉన్నత పాఠశాల రెసిడెన్సిబజారు.
(౨) పరోపకారిణీ బాలికా పాఠశాల త్రూపుబజారు
(౩) ఎక్సెల్సియరు మిడిలుస్కూలు, నిజాం సాహిబ్ వీధి.
(౪) గోషామహాలు మిడిలుస్కూలు, నారీపాన్సలి

శ్రీయుత గొలగొండ లక్ష్మయ్యగారు (ఖమ్మంమెట్టు జాజు వర్తక శ్రేష్ఠులు) తమ వ్యాపారములలో వెంకటేశ కిరుపకింద ను ఆంధ్రుల ఉన్నత పాఠశాలల కొరకై సేంద్రదేశపు కార్యదర్శులకు పంపినారు. మొత్తము విరాళము రు ౧౦౦ ఇదివరకు వచ్చిన మొత్తము రు ౨౦ లు

శ్రీమతి ఖుర్షీదు కపూర్గారు, కీ శే మాదాబాయి సాకోజి స్మారకనిధి నుండి బాలికల ఉన్నత పాఠశాలయొక్క స్కాలర్షిపు పతన మందిరముకై నియమితరైనే ఈ సాకల్యము కొరకు రు ౨౫ లు గ్రాంటు పంపినారు.

పై విద్యాభిమానులందరును ప్రశంసనీయులు

యం. వి. రాఘవయ్యగారు

వీరు సుప్రసిద్ధులైన జీ వి. అప్పారావుగారి శిష్యులు వీరు అమ్ములతో బాణములు గురిపెట్టి గింజలుబట్ట కొట్టుటలో ప్రవీణులు వీరు మొహమనాడు రెడ్డి హాస్టలు కొన్నకొన్ని సంకర్షణమున తమ ప్రజ్ఞను ప్రదర్శించిరి నిజాము కాలేజీలోను మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహద్దరువారి వింధు సందర్భమునను ప్రదర్శించి గొప్పగొప్పవారి మెప్పుపొందిరి ... ప్రదర్శించినారు ... ప్రమాదము లేకుండ కొట్టుట ... చాల ఆశ్చర్యకరమైనది

ఒక దొంగ పట్టుబాటు

ఆగష్టు ౨౯ వ తేదీన ఒక ... కోర్టులో ఒక చింతకుంటగాన ... కేసు ... పోలీసువారు (హింగోపు) నేరస్థుడుగా నిరూపించబడెను ఒక ... ఆధారముగా చోరీ ... ఆవిద్యనించినట్లు వానిపై నేరము మోపబడెను పబ్లిక్ ప్రాసిక్యూటరు ... తేదీకి వాయిదా వేయుచు కోర్టువారికి మెదకు జిల్లాలో నుండు నేరస్థుని రండనలిపించవలసినదిగా ఉత్తరువిచ్చెను

లను దోచుకువారు తక్కువ మరియు ఇట్టి మితముచే మిగిలిన ద్రవ్యమును ప్రజాహిత సంస్థలకిచ్చి సహాయము చేసిన దేశము త్వరలో వృద్ధిచెందుటలో సందేహము లేదు

ప్లీడర్ల సభ

హైదరాబాదు హైకోర్టు ప్లీడర్లసభ జరిగినది. దీని యుద్దేశ్యములు ప్లీడర్ల కాన్ఫరెన్సును సెప్టెంబరు నెలలో జరుపు విషయమును తీర్మానించుటయును అధ్యక్షుని యేర్పరచుటయును ఎన్నుకొనుటయును ఒక సభ్యుడు కాన్ఫరెన్సును అంత త్వరలో జరుపుటకు ఆక్షేపించెను వోట్లు తీసికొనగా ఎక్కువమంది సెప్టెంబరులోనే జరుప వలసినదిగా తీర్మానించిరి

అధ్యక్ష పదవికిగాను ముగ్గురి పేర్లు విచారించబడినవి వారు శ్రీ రాజాబహద్దర్ జ. కృష్ణమాచారియర్ బి ఏ. బి యల్ యమ్ యల్, ఏ (మునుపు నైజాము గవర్నమెంటులో అడ్వొకేటు జనరలు గానున్నవారు) (౨) దివాన్ బహద్దర్ యస్ అరవముదు అయ్యంగార్ బి. ఏ బి యల్. యం బి. ఇ (౩) ఆర్. యస్. నాయక్, బార్-అట్-లా. మొత్తము మీద కృష్ణమాచారియర్ గారికి ఎక్కువ వోట్లు వచ్చెను

కృష్ణమాచారియర్గారు అధ్యక్ష పదవిని నిరాకరించుచో మరి యొకరిని ఎన్నుకొనవలసి యుండునని సూచనరాగా, అరవముదు అయ్యంగారికి నాయక్ గారికంటె ఎక్కువ ఓట్లు వచ్చెను,

ఇటలో కొంత గందరగోళి మయ్యెను హాజరయిన సభ్యులలో చాలమంది ఎన్నడూ సభకురాని వచ్చినవారగుటచేత అక్రమమైనదని ఆక్షేపణ లేచెను ముందు సభను మరియొక తేదికి వాయిదా వేసిరి

రైలు ప్రమాదము

ఆగష్టు ౨౯ వ తేదీన పోలీసువారు చనిపోయిన ఒక పాధువుయొక్క శవమును గూర్చి విచారణ జరిపిరి మరణము వలనిరప్పును ఎవరిమీద హత్యానేరము లేదని తీర్మానించబడెను. కొంతవరకు విచారించగా కానిస్టేబులు కొంతదూరములో రైల్వేలైనుపై ఆ పురుషుడు నడుచుచుండినటులను, అప్పుడు మద్రాసు బొంబాయి యక్స్ప్రెస్ వచ్చుచుండినటులను యింజను డ్రైవరు ఎన్నివార్లు రైలు కూతవేయించినను సాధువు రైలునుండి తొలగనందున ప్రమాదము జరిగినట్లును తెలియుచున్నది. ఇంజను నడచునప్పటికి రైలు ఆపివేయబడెను దొరికిన ఆ పురుషుని గాయపడినవానిని బండిలో వేయుచు హాస్పిటలుకు గొనిపోబడెను. అక్కడ యమ్, యస్ యమ్ రైల్వే ఆసుపత్రిలో డాక్టరుగానున్న పి యస్. శ్రీనివాసన్గారు ప్రథమ చికిత్స గావించిరి. అయినను ... ప్రయోజనము లేదు

ఏడాది శిశువు కొత్తనీటికాలువలో పడిపోవుట

సెప్టెంబరు ౧ వ తేదీన గాయకవాడు వద్దను బజారులో కర్నెమ్మ ... కుమార్తె ... యేడాది బిడ్డ వీధితోట్టివద్ద ఆడుకొనుచు ... ప్రమాదవశముగా నీటకాలువలో పడెను వెంటనే ఎవరియూ చూడలేదు తల్లి కొంతసేపు వెదికి ... చివరకు నీటికాలువలో దొరకెను

అలహాబాదు సాధువులు

ఆలహాబాదునుండి ఉదాసీన సాధువులసంఘమొకటి బయలుదేరి ఆగష్టు ౨౯ వ తేదీనాడు హైదరాబాదునకు వచ్చిరి ఉదాసీనమతము ప్రముఖులు వారికి స్వాగతమిచ్చిరి. మహారాజా సర్ కిషన్ ప్రసాద్ గారును ఆహ్వానించబడి యుండిరి

ఆత్మహత్య

మెదకు ... ఆగష్టు ౨౯ వ తేదీన ఆత్మహత్యగావించుకొనెను ఇద్దరుకొడుకులను చూపించి ... సంబంధించిన లెక్కలు ... మోసముచేసిన సంగతి తెలియుచున్నది

శ్రీ ... రాజశ్రీ ... సేయూనాయక
... బాజ్ బహద్దర్ గారు
... రీమన్ల యూరోపుకు పోవుచున్నారు

రాజారావు హాంఫ్రీ కేసు

ఆగస్టు ౩౧వ తేదీన జరుగవలసియుండిన పై కేసు విచారణ తేజ్ బహద్దర్ సప్రూగారును యస్ ఆర్ జయకర్ గారును, న్యాయమూర్తి నాయుడా చేయబడినది దివాన్ బహద్దర్ యస్ ... అగను ఆయ్యంగారు ఒక పక్షమును ప్రతిపాదించుచు నేయుచున్నారు రాజీ విషయమై ప్రయత్నములు జరుగుచున్నట్లు తెలియుచున్నది

పనిచేయుపిల్లవాని దొంగతనము

హైదరాబాదు గవర్నమెంటు హాయర్ ఫౌండ్ హైస్కూలు ఉపాధ్యాయుడగు ... గారి యింటిలో పనిచేయు దొంగ ... ౧౫౦ల విలువగల కరెన్సి నోట్లను తీసికొని సికింద్రాబాదునుండి తప్పించుకొని పోయినాడు పోలీసువారు వెదకుచున్నారు

అష్టావధానము

భాద్రపద శు॥ ౨ శుక్రవారము (2 సెప్టెంబరు 1932) తేది పగలు 6 ఘంటలనుండి 10 గంటలవరకు డబీర్ పురలో యి ఆర్ దాసుగారి నికేతనంబున శ్రీ॥ సిరిపిల్ల అప్పనాయ గ్రామవాసులగు శ్రీమాన్ విద్వాన్ అవధాన కుశల ఉపన్యాస శిరోమణి—

ఆచి వేంకట నృసింహాచార్య శాస్త్రిలుగారిచే

ఆంధ్రగీర్వాణ కవిత్వాష్టావధానము జరుపబడెను

మ॥ రా॥ శ్రీ మాడపాటి హనుమంతరావుగారు

- ,, సురవరము ప్రతాపరెడ్డిగారు
- ,, బూర్గుల రామకృష్ణరావుగారు
- ,, ముదిగొండ భోగయ్య శాస్త్రిగారు
- పండిత ఫాలిపేట రాజరత్నమాచారిగారు
- ,, ,, కృష్ణస్వామి ముదిరాజుగారు

మొదలగువారు యీ సభకు దయచేసియుండిరి

బ్ర॥ వే॥ శ్రీ॥ ముదిగొండ బుచ్చయ్య శాస్త్రిగారు

అగ్రాసనాధిపత్యము వహించిరి

కాలమాన నివేదిక

శనివారము ౧౭ సెప్టెంబరు ... ముగిసినవారము

శీతోష్ణస్థితి

ఈవారములో సామాన్యముగా ఆంధ్రదేశము ... వెలుపలనేమియు ... నుండి ... మబ్బుగానుండినది, ... గోదావరీ ... కురిసినవి

పైరులు

బీదర్ మెదక్ నిజామాబాదు జిల్లాలో అచ్చటచ్చట జొన్నపైరు ... చక్కగానున్నది ... పైరుకు కొంత నష్టము కలుగుచున్నది ... పైరులు పాడగుచున్నవి

ఆకు కొన్ని ప్రదేశములలో ... మాత్రము ... వరంగల్లు, నల్గొండ జిల్లాలలో కొన్ని ప్రదేశములలో సారుతీసి నాటుచున్నారు

... పండ్ల ... నచ్చట సరిచేయుచున్నారు

వ్యవసాయపు సామగ్రి

నల్గొండ జిల్లాలో ... పశువులకు మేత ... కొన్ని ప్రదేశములలో ... దొరకుటలేదు ... పశువుల మేతయు ... ఔరంగాబాదు, బీదరు, పర్భని నాందేడ్, గుల్బర్గా, ఉస్మానాబాద్ కరీంనగర్ ... ప్రదేశములలో పశువులు ... చేయుచున్నది

ధాన్యపు ధరలు

... [illegible]

యంత్రలోకము

ప్రపంచమంతయు యంత్రములచే నింపబడుచున్నది. నగరములయందు యేమూల జూచినను యంత్రముల శబ్దము వినవచ్చుచున్నది వైద్యచికిత్సగూడా యంత్రమయమైనది. నాడీ పరీక్షకు మారుగా యంత్రములచే పరీక్షించుచున్నారు. వ్యాధిని కనిపెట్టి దానికి తగిన ఔషధములను బుద్ధిబలముచేత గ్రహించుట మారుగ జర్మనీలోనో తయారు చేయబడిన, ఇంజక్షనులను యిచ్చుచున్నారు. యంత్రములు లేకయే పనిసాగుటలేదు. గణిత శాస్త్రమునకు యంత్రసహాయ మవసరమై పోయినది లెక్కలు చేయునట్టువంటి యంత్రములు కనిపెట్టియున్నారు వానిని ఆఫీసులలో వాడుచున్నారు వీటిని ప్రయోగించిన పిదప గుమాస్తాలకు స్వాగత మొసంగబడుచున్నది పదిమంది చేయుపనిని ఒక యంత్రము ద్వారా నిర్వహింప వీలగుచున్నది బెస్తవానివలలు, యంత్రశక్తివలననే చేయబడుచున్నవి యంత్రము లధికమగు కొలంది ప్రజలలో నిరుద్యోగ మధికమగుచున్నది యంత్రము లధికమైన యెడల వానిని ప్రయోగించుటకు ప్రజలుగూడా కావలసియున్నది గాన, యంత్రములవలన ప్రజలకు లాభమేగాని నష్టము కాదని కొంత ఎభిప్రాయపడుచున్నారు. ఇది తర్కవాదమునకు సమంజసముగానున్నది గాని వాస్తవములో నిట్లు లేదు ప్రజల నిరుద్యోగము తగ్గవలెనంటె, యంత్రములు నిరుద్యోగమునందుండవలసియున్నగి యంత్రములవలని పరిశ్రమ పాశ్చాత్యుల కంగీకృతముగా నుండవచ్చునుగాని, భారతీయులకంత అనుకూల్యముగా లేదు ముఖ్యముగా మన శీతోష్ణస్థితిగతులు యంత్రములందెంత దినమంతయు పనిచేయుటకనుకూలముగా లేవు మరియు భారతీయులు యంత్రములను కనిపెట్టు సంతతి అవకాశములేదు అందుచేత విదేశీయు లొసగిన యంత్రములను మన కర్మాగారములయందు నలంకరించి సంతసించుచున్నందున, యంత్రములను కనిపెట్టి నూతన విధానములను సృష్టించుటవలన్ని ధనాగమము భారతీయుల మెప్పునకు కలుగుటలేదు అందువలన, నిరుద్యోగ సమస్య అధికమగుటయేగాక పశుబలముపై నాధారపడుట వాడుకయగుచున్నది ఆధునికాలమునందు యుద్ధములలో తుపాకులు, కత్తులు, ఫిరంగులు వాడునట్లు లేవు విరోధీయులు ప్రజలను, సేనలను చంపుటకు నూతనమైన విధమును కనిపెట్టుచున్నారు భయంకరమైన విషమును తయారు చేసియున్నారు. దానిని యంత్రములద్వారా వాయువిమానములలో పోవుచు గ్రామములపై జల్లినచో, యుద్ధవీరులేకాదు, అమాయకులగు పసిబాలకులు, స్త్రీలు, పశువులు, సకలజీవ రాశి నశించవలసియున్నది. యంత్రములవలన నెంతమేలు కలుగుచున్నదో గ్రహింపవచ్చును యంత్రములు ప్రపంచమునందుండ జనదని నా అభిప్రాయముకాదు ఇక కొంతకాలమునకు, తినుటకు త్రాగుటయు యంత్రముల మూలముగానే జరుగునేమో ఎందుచేతనవగా చేతులతో వేరే పనిచేయుచుండగా యంత్రములు చేతులవలె నోటిలోనికి భోజనపదార్థములనుజొనుపవచ్చును. రెండుపను లొక్కమారే జరిగినందున కాలయాపన యగుటలేదు. ఇవ్విధముగా మానవుల పనిపాటలన్నియు యంత్రములే చేయుకాలమందు మానవుడొక కీలుబొమ్మవలె లోహముల మధ్య పెరుగుచుండును కాబోలు!

జాబులు

మ. రా. శ్రీ గోలకొండ పత్రికాధిపతిగారికి

ఆయ్యా!

ఈమధ్య తమ పత్రికలో రాజమండ్రి కేంద్రసంఘ కార్యదర్శిగారు మాలు పోలీసు శాఖా మంత్రులగు కర్నల్ ట్రెంచిగారితో ఆంధ్ర మహాసభ విషయమై సంప్రతించినట్లు ప్రకటింపబడినది కాని కర్నలు ట్రెంచిగారు సభానుమతి విషయమై యేమి ఆజ్ఞ నొసగినదియు దానిపై కార్యదర్శిగారు యేమి నడిపినదియు తెలియలేదు, ఆంధ్రులందరును ఆంధ్ర మహాసభ విషయమై యేమయినదోయని నిరీక్షించుచున్నారు. కాన కేంద్రసంఘ కార్యదర్శిగారి సంప్రతింపు ఫలితమేమైనదో తెలిపెదరని కోరుచున్నాను

ఇట్లు
విధేయుడు
„ఆంధ్రుడు"

కార్ఖానాల చట్టము

హైదరాబాదు ఫ్యాక్టరీలచట్టము ర ఫసలీ ౧౩౨ ... ౪ (౧) ... శ్రీ మహాఘనత వహించిన నిజాము ... ఇస్పెక్టర్లుగా ... నియమించబడిన ... ౩ ప్రకటనను ఈ క్రిందివిధముగా మార్పు ప్రకటించుటకు అనుమతినిచ్చినారు

౧	ఆర్ స్కాట్ ఫార్బ్స్, చీఫ్ ఇన్స్పెక్టరు, హైదరాబాద్	హైదరాబాదు సంస్థాన రాష్ట్రమంతయును
౨	రామలింగారెడ్డి ఇన్స్పెక్టరు హైదరాబాద్	బల్దా, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ నల్గొండ, మహబూబునగర్ మెదక్ గుల్బర్గా రాయచూర్, ఉస్మానాబాద్ బీదర్ జిల్లాలు
౩	మెహ్దీ అలీ మీర్జా, ఇన్స్పెక్టరు రామలింగారెడ్డి	ఔరంగాబాదు, నాందేడు పర్భని, బీడ్, నిజామాబాదు

హైదరాబాదు ఫ్యాక్టరీలచట్టము సెక్షను ౪ (౨) ప్రకారము ... క్రిందివిధముగా ప్రకటించుచున్నారు ... ఇన్స్పెక్టర్లు వారివారికి సూచించిన ... సంస్థానములో ... చట్టములో ఇన్స్పెక్టర్లు ... బల్దా వరంగల్ కరీంనగర్ ఆదిలాబాదు నల్గొండ, మహబూబునగరు, మెదక్ గుల్బర్గా, రాయచూర్, ఉస్మానాబాద్, బీదర్ జిల్లాల సంబంధములో సదరు చట్టముల క్రింద ... ౩౪ (౧), (౨), ... ౪౦ (౨), (౩) ... ఇన్స్పెక్టరుగా రామలింగారెడ్డిగారు ... ఇన్స్పెక్టరుగారు మెహ్దీ అలీ మీర్జాగారు ఔరంగాబాదు, ... జిల్లాలు ... ఇన్స్పెక్టరు ...

హైదరాబాదు ఫ్యాక్టరీలచట్టము (౪) సెక్షనుననుసరించి సంస్థానము పరిధిలో ... ఇన్స్పెక్టర్లున్ను చీఫ్ ఇన్స్పెక్టరు ... లోబడియుండవలసినదిగా నిర్ణయించుచున్నారు

ఇంపీరియల్ ప్రిఫరెన్స్ వలన హిందూదేశపు నూనెగింజల ఎగుమతి వ్యాపారమునకు సంభవించు లాభనష్టములు

ఫ్రాంసు ప్రతికూలచర్య వహింపవచ్చును

నూనె గింజల వ్యాపారము చేయువారి సంఘము యొక్క కమిటీ యీ క్రింది విషయముల ప్రకటించినారు

బ్రిటీషు ప్రభుత్వమువారికిని, యిండియా ప్రభుత్వము వారికిని అటావా సమావేశమునందు కుదిరిన యొడంబడికి యిండియా ప్రజల క్షేమార్థమును వింతగా దోపను ఆ యొడంబడిక ముందుగా యూహింపబడిన విధానమే జరిగినది ఈ యొడంబడిక యొక్క ముఖ్యోద్దేశ్యములలో నొకటి ఇండియా దేశపు దిగుమతి వాణిజ్యమును ప్రోత్సహించుటయని తెలుపబడియున్నది ఆయితే, ఈ ఒడంబడిక నరులను తెచ్చి నయెడల, మన దేశపు నూనెగింజల వ్యాపారమునకు సంబంధించినంత వరకు, నష్టము కల్గుటయే గాక యితర దేశములలో మనకు సంబంధము మేర్పడును మన దేశమునుండి సుమారు సంవత్సరమునకు పదిలక్షల టన్నుల నూనెగింజలు ఎగుమతి చేయబడుచున్నవి. పది యేండ్ల క్రిందటి ధరల ప్రకారము ఈవ్యాపారము ౨ కోట్లరూపాయల విలువగలిగియుండెను. మనవద్దనుండి మామూలుగా సరకులను కొను దేశములు ఫ్రాంసు, ఇటలీ, జర్మని నెదర్లాండ్లు ఈ స్థితిలో బ్రిటీషు సరకులకు ప్రాముఖ్యత లిచ్చిన యెడల మనము ఇతర దేశములకు క్రోధము కల్గించి నూనె గింజలలో మన యెగుమతి వ్యాపారమును చెదర గొట్టుకొన్న వారమగుదుము

అతిశయోక్తి

ఇండియా ప్రభుత్వమువారు పై యొడంబడిక ఫలితములను గూర్చి ప్రకటించిన దానిలో ... వివరముల ... ఇండియాదేశపు ... వృద్ధియగుచున్నదని ... బోధపడగలదు

ఇండియాలో పైరగు నూనెగింజలలో ఎల్లగిసె అధమస్థానము నాక్రమించియున్నది మాట అందరును ఒప్పుకొను విషయమే నూనెగింజ ఆసంవత్సరము మొత్తము పదిలక్షల టన్నులలో అగిసెవిత్తుల పరిమాణము మూడు నాల్గులక్షల టన్నులకంటె ఎక్కువ లేదు ... అగిసెవిత్తులకంటె మనదేశపు గింజలమీద నూటికి పదివంతున పన్ను బ్రిటీషు గవర్నమెంటు వారు సుంకమును వసూలు చేసినందువలన మనకు గొప్పలాభమేమియు లేదు

మరి, విపరీతవృద్ధి నను భవించు మన వేరుసెనగ వ్యాపారము తప్పక నష్టపడవలసివచ్చును

వేరుసెనగ యెగుమతి

ఈ క్రింది పట్టిక మన వేరుసెనగలు ఎప్పటికి విశేషముగా ఎగుమతియగునదియు తెల్పును

౧౯౩౧—౩౨ లో ఇండియానుండి వేరుసెనగల ఎగుమతులు

	టన్నులు
జర్మని	౮౧,౦౦౦
నెదర్లాండు	౧,౪౮,౦౦౦
ఫ్రాంసు	౨,౧౯,౦౦౦
ఇటలీ	౭౦,౦౦౦
ఇతరదేశములు	౩౮,౦౦౦
మొత్తము	౬,౬౦,౦౦౦

ఫ్రెంచివారి ప్రతీకార భయము

ఇందువల్ల మనకు తెలియునదేమనగా ఎగుమతియగు పదిలక్షల టన్నుల గింజలలో నూటికి అరువదిపాళ్లు, వేరుసెనగలే ఎవి అమ్మకము పోవలయును నన్ని యూరోపుఖండపు దేశముల సహకారమె ముఖ్యము ... ఫ్రాంసు ఇండియాతో పోటీగా వ్యాపారము చేయు పశ్చిమాఫ్రికా వేరుసెనగలయెడ పక్షపాతము చూపినచో యిండియాదేశపు వేరుసెనగ వ్యాపారమున్ను, అందువలన ఉత్పత్తియు నాశనమగును. ఈ మధ్య ఫ్రాంసు ఆఫ్రికాకే ప్రాముఖ్యమిచ్చెదమని ... బలమైనది కాబట్టి యింపీరియల్ ప్రిఫరెన్సును అమలులోకి తెచ్చిన యిండియాదేశపు వ్యవసాయదారుల యిక్కట్టుల పాలగుట సత్యము బ్రిటను దేశము అట్టివైనను గింజలకన్న ఇండియాదేశపు అగిసెగింజలనే ఎక్కువగా గ్రహించవచ్చును గాని అవిసెగింజలు మన దేశపు నూనెగింజలలోకెల్ల ముఖ్యమైనవి కావు. ఇప్పుడు ప్రధానమైన నూనెగింజలు వేరుసెనగలు ఇవి అమ్ముడు పోకలను నన్ను యూరోపుఖండపు దేశముల సహకారమే మనకు ప్రధానమైనది.

మన దేశము నుండి ఎగుమతియగు నూనెగింజలలో మరియొకటి ఆముదములు వీటివిషయములో బ్రిటను మనకు నలుసంత లాభముకూడ చేయదు. ఇంతవరకు ఈ గింజల విషయములో బెల్జియం, మాంచూరియా తప్ప మరియేపోటీకూడ లేకుండ బ్రిటను మాత్రమే లాభము నొందుచుండినది.

రెండు ముఖ్యసూత్రములు

ఇండియా పక్షమున ఒడంబడికను కుదుర్చు కొనిన ప్రతినిధులు రెండు సూత్రములకు లోనై అటావా యొడంబడిక కొప్పుకొనిరని కొందరు చెప్పుచున్నారు, అందులో మొదటి సూత్రమేమన (౧) ఇండియా దేశపు యెగుమతి వ్యాపారమును వృద్ధి నొందించుట, రెండవది (౨) కొన్ని యిండియా దేశపు పరిశ్రమలు సుభవించు రక్షణల నటే యుంచుట. మొదటి సూత్రమును బట్టి చూచినను, ఒడంబడిక అధికముగా వృద్ధిపొందు మన నూనెగింజల వ్యాపారమునకు నష్టకారియే యగును బ్రిటను మన దేశపు గింజల నన్నింటిని కొనజాలదు అందువల్ల, ఒడంబడిక వలనలో నుంచెడు పక్షమున మన గింజలలో అధిక భాగము మ్రగ్గిపోవు మనకు మామూలు దారులైనవారు శత్రుభావము వహింతురు, మన దేశపు మూలవస్తువులనుండి తయారుచేసిన యితర దేశపు సరకులు మన దేశముపై బడుట అందువల్ల నూనెతీయుట, తత్సంబంధములగు యితర పరిశ్రమలు, వీనిని స్థాపించుటకు వలయు నవకాశములు దూరములగును. కనుక ఇంపీరియల్ ప్రిఫరెన్సు సూత్రమునకు ఆదర మిచ్చుటకు ముందుగా ఇండియా ప్రజలు పై విషయముల నన్నింటిని ఆలోచింతురని యాశించుచున్నాము.

(అ ప్రె)

అవధానసభ

ఇదివరలో యీ పత్రిక ... సూచికయందు ... కామారెడ్డి యను శ్రీ ... శ్రీయుత బి భూమిరెడ్డి వకీలుగారి యాజమాన్యమున నొక యష్టావధాన సభ జరిగెనను విషయము పాఠకులందరికిని విదితమే అప్పుడు విద్వాన్ కవికేసరి ... అవధానపద్య శిరోమణి యను బిరుదులను సుప్రసిద్ధ పండితాస్థానములలో పొందిన శ్రీమాన్ ... వెంకట నృసింహశాస్త్రిగారు అవధానము నుపక్రమించి ఆశువుగా పద్యముల నల్లుచు నెంతటి కఠినమైన ప్రశ్నలకైనను సరియైన సమాధానముల జెప్పుచు నిచ్చి ధారణాశక్తిచే సామాజిక మనంబుల పల్లవింపజేసిరి వీరు కేవలాష్టావధానమువరకేగాక శతావధానము సహితము ... జేసెదరు, ప్రస్తుతపు ప్రాయము మిసకమిరువదిరెండు వత్సరములు ... శిష్య ప్రశిష్యుల ... విద్యాదానమువలన కృత కృత్యులం జేసిరి వీరి నివాసస్థానము సిరిసిల్ల తాలూకాలో చేరిన ... గ్రామము వీరింకను సంవత్సరములు ... శాస్త్ర సాహిత్యము ... జేసి అవధానము ప్రారంభించి రనుటకు ... ఆశ్వయుజ శు॥ ... జరిగిన యుపన్యాసమును ప్రశంసించిన యీ ... యెల్లరను సాక్ష్యము విచ్చుచున్నది ఆ పిదప కొంతకాలమునకు శ్రీయుత ... కొన్న దర్యులగు మాడపాటి హనుమంతరావు హైకోర్టు వకీలు గారు సుబ్బరము ... పతాపరెడ్డి బి యే బి యల్, గారును ఆంధ్రోద్యమ ప్రచారమునకై కరీంనగరము జిల్లాలో పర్యటనము జేయుచు సిరిసిల్లకు దయచేసినప్పుడు ... కొన్ని చిక్కని పద్యములతో స్వాగతోపన్యాస మొసగిన శాస్త్రిగారి ... వీరి నవూజకవితా పాండిత్య ప్రాశస్త్యము మన యాంధ్ర లోకమునకు వెల్లడిచేయు ... బహూకరించ వలయునను విచారణ ... అట్టి శాస్త్రిగారిని మొన్నటి శుక్రవారము మా భాగ్య పురవాసులగు కొందరు సహృదయులు గలసి యాహ్వానించిరని విని నే నెంతయు సంతసించుచున్నాను వీరి సంస్కృతాంధ్రావధానము గూడ భాద్రపద శు॥ ౨ శుక్రవారము పగలు నాలుగు గంటలకు హైదరాబాదు డబీలుపురములో శ్రీయుత యి రామదాస్ ఫొటోగ్రాఫరుగారి భవనమున జరిగినది అట్టి ... భాషాభిమానులు సత్కరించెదరో మొత్తముపైన అవధానమునకై మన నైజాం దేశమున నీ మహాశయులే ప్రథమ సోపానమనుట నిర్వివాదాంశము

ఇట్లు

సాభాగ్యనగరవాసి

అబ్దుల్ రషీదు ఉరితీయబడుట

కేప్టెను కోట్లస్ట్రీముగారి హంతకుడు

సివిలు సర్జను కేప్టెను కోట్లుస్ట్రీముగారి హంతకుడగు అబ్దుల్ రషీదు పెషావరులో ఉరితీసిరి

రిచర్డు ఆలెంగారు రంగూను వెళ్లుట

రిచర్డు ఆలెంగారు ఉదయం ౫-౩౦ గంటలకు ఆక్ యాబుమీదుగా రంగూను వెళ్లిరి.

వరికాశగారిని బొంబాయికి తీసికొని వెళ్లుట

బొంబాయిలో విచారణ జరుగుట

లండనునుండి వచ్చిన యిండియాలీగు ప్రతినిధులకు సహాయము చేయుటకు ఇచటికి వచ్చిన వరికాశగారిని బొంబాయినుండి వచ్చిన వారంటు ప్రకారము మదరాసు పోలీసువారు అరెస్టు చేసి బొంబాయి మెయిలు లో మూడవతరగతి బండిలో బొంబాయికి తీసికొని వెళ్ళిరి. బొంబాయిలో విచారణ జరుగును.

జాతిసమితి సభ

డివెలెరాగారు జనీవా కేగుట

సెప్టెంబరులో జనీవాలో జరుగబోవు జాతిసమితిసభకు డివెలెరాగారు వెళ్ళుటకు నిశ్చయించుకొనిరి. ప్రాయశః డివెలెరాగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడుదురట.

అమెరికాలో సూర్యగ్రహణము

న్యూయార్కులో సూర్యగ్రహణము వలన పలహారపు సమయమున వ్యాపారమంతను అపుచేసిరి. పనివాండ్రు ఇండ్లకప్పులపై కెక్కిరి. కొందరు గవాక్షములపైన నిలుచుండిరి. నిర్మలమగనున్న గగనమండలమున నూటికి ౯౦ వంతులు గ్రహణమును చూడగల్గిరి. కాని ప్రకృతిశాస్త్రవేత్తలు తమ పనిముట్లతో గ్రహణమును వీక్షించుటకు పోయిరి కాని మబ్బువ్యాపించుటచే చూడలేకపోయిరి. బ్రిటిషు పరిశోధకులు కూడ క్యూబెకులో ఆశాభంగము జెందిరి.

మితవాదులతో సలహా

రాజప్రతినిధి సప్రూగారితో సంభాషించుట

సర్ సి. పి. రామస్వామయ్యరుగారు జయకర్ గారితో సంభాషించుట

లండనులో బ్రిటీషు దొరతనమువారి సమావేశము

మంత్రివర్గము వారి సభ ౫ గంటలసేపు జరిగెను. ఉదయమున సభ సమావేశమై మధ్యాహ్నము ఒంటిగంటకు విరామ మొసంగబడి మరల ౨-౩౦ గంటలకు ప్రారంభమై సాయంకాలము ౬ గంటలకు ముగిసినది. వెలుపల చాలమంది ప్రజలు చేరియుండిరి. ఆ మంత్రివర్గసభ నివేదికలు చేరినవి ఆసభకు సంబంధించిన ప్రశ్నలనుగూర్చి పార్లమెంటులో జరుగవలసిన పనినిగూర్చి దొరతనమువారు చర్చించిరి. పార్లమెంటుసభను అక్టోబరు నెలాఖరులోపుగా జరుపవలెనను విషయమును గూర్చి చర్చ జరిగి దిగాని ఫలితమేమియును తేలలేదు మంత్రులలో భిన్నాభిప్రాయములు కలవని వదంతులు బయలుదేరినవి. కాని నేటివరకులో సామరస్యముగా అధికముగనే యుండెను. పిమ్మట ఇండియానుగూర్చి చర్చ జరిగినది. ... ను గూర్చియు కొన్ని మార్పులు చేయవలెనని చర్చించిన

లైబ్రరీ ప్రజల నివేదనము

మెట్టు రామప్పగుట్ట

(ఓరుగల్లు ఆంధ్రచరిత్ర పరిశోధకమండలి విద్వాన్ ముదిగొండ వీరేశలింగశాస్త్రిగారు)

ఇయ్యది కాజీపేట స్టేషనుకు [illegible] మైలు దూరమునందు గల యొక పౌరాణిక కథాంకితము. మడికొండ గ్రామము [illegible] పురమునకు [illegible] భాగము నందని [illegible] వెలయుచున్నది. దీనికి [illegible] కలదు.

ఈగుట్ట కుమారు వేయి యడుగుల యెత్తుగలిగి, యెంత [illegible] గలిగి చూపరులకు [illegible] దీని పైభాగమున, రామలింగేశ్వరాలయము [illegible] సీతారామస్వామి కోవెల [illegible] శివాలయము [illegible] దక్షిణ భాగమున వీరభద్రాలయము గలవు.

దేవాలయములను [illegible] శివాలయమునకు [illegible] సీతారామస్వామి కోవెలకు [illegible] గలవు.

శ్రీ రామచంద్రుడు లక్ష్మణ [illegible] సీతా [illegible]

[illegible]

హైదరాబాదు రాష్ట్రమునగల యార్థిక పరిస్థితులు

ప్రభుత్వ శాసనము

ఈ విషయము ప్రభుత్వమువారి దృష్టిని త్వరితముగ నాకర్షించినట్లు తోచుచున్నది. రైతులను రక్షించు సదుద్దేశముతో [illegible] ఒక చిత్తుశాసనమును సిద్ధపరచి ప్రభుత్వ [illegible] యుండజేసి [illegible] సాధారణ సందర్భములలో నట్టి శాసనము శాసనసభలో [illegible] కాని విషయ మత్యంతావసరమని భావింపబడుటచే నది నేరుగా ప్రభుత్వసభకే పంపబడి యున్నది.

ఆ శాసన [illegible] ముఖ్యాంశములను [illegible] కొన్ని ముఖ్య నియమములను [illegible]

[illegible]

దొరతనమువారు మితవాదులను లోబరుచుకొనుటకు ప్రయత్నించుచుండుట

గయాప్రసాద సింగు ఎం. ఎల్. ఏ. గారి ప్రకటన

[illegible]

జూన్ పన్ను కట్టుటకు [illegible] వేలము

[illegible] ప్రకటింప బడినది.

స్పార్క్ [illegible]

SPARK

[illegible]

The General commercial agency
159 Chilkalguda Secunderabad Dn

అమోఘమైన చికిత్సలు

[illegible]

విలాసము:— [illegible]

[illegible] ఉదయము 2 నుండి [illegible] వరకు, సాయంకాలము [illegible] నుండి [illegible] వరకు

[illegible] హైదరాబాదు

వివిధవార్తలు

వెల్లింగ్టనుగారికి గాంధిటోపీ

౧౪ తేదీన మద్రాసులోని వెల్లింగ్టను విగ్రహమునకు గాంధిటోపీ తగిలించియుండగా పోలీసువారు వచ్చి వాలంటీర్లను అరెస్టు చేసిరి

వృద్ధదంపతులు

ప్రపంచములోని కెల్ల వృద్ధులగా గణుతింపఁబడు ఫిలిప్పైవిచ్ అను వానియొక్క వయస్సు ౧౧౫ సంవత్సరములు. భార్య ప్రాయము ౧౧౫ సంవత్సరములు [illegible] వివాహము జరిగి నూరేండ్లు అయినది. ఇంకను యిద్దరును నిరాడంబర వార్ధక్యము గల్గి బాలయములో నివసించుచున్నారట

గ్రామఫోను ప్లేట్లపై దాడి

ఒక పత్రిక యిట్లు వ్రాయుచున్నది

„ఏం. పి వి, సిండికేటు కంపెని వారికొరకు కొన్ని గ్రామఫోను రికార్డులను తయారు చేసిరి ఇవి విజన్ ప్లేట్ల కేమ్బ్రిడ్జిను తీసిపోవు ఆప్లేట్లలో „భగవో బోరి [illegible]" యను పాటలుగల యొక్క ప్లేటు గలవు. ఆప్లేట్లు కొంచెపెద్ద పెట్టెలలో ముద్రితమైనవి. ఇవి అమ్మబడుచున్న షాపులలోనికి పోలీసువారు వెళ్లి, యీ ప్లేట్లన్నిటిని తీసుకొని పోయిరి

మేయో కన్య అపరావతారము

పి ఎఫ్ ఆండ్రూసు గారిట్లు వ్రాయుచున్నారు —

„అమెరికనులచే హిందూదేశమునుగూర్చి [illegible] పత్రికలు [illegible] ప్రచురింపఁబడుచున్నవి. [illegible] ములలో మిస్ మేయో [illegible] ను గూర్చియు [illegible] [illegible] రాణి మాదిరియే [illegible] బ్రిటిషు [illegible] ఈపుస్తకము [illegible] ఈ పుస్తకము [illegible] చాల [illegible] కొనబడుచున్నది. నన్ను ఆ లేటింగు ప్రైవేట్లు [illegible] గూడ పెట్టికొని యీ గ్రంథమును జేకానిలేయు [illegible] బ్రిటిషు రాజ్యపాలనమున తప్ప భారతీయు లభివృద్ధి కాజాలరని యీ పుస్తకములో బాహాటముగ వ్రాయఁబడినది. హిందూమతమునుగూర్చి బహు నీచముగ వ్రాయఁబడినది. ఆ గ్రంథకర్త్రి వ్రాసిన వ్రాతను యిక్కడ నుదహరించుటకు గూడ సాహసించలేను. అంతహీనముగ వ్రాసినది. హిందూదేశ చరిత్రనుగూర్చి యీమె బహు కల్పనలతో వ్రాసినది. భారతదేశము ఎప్పుడును స్వపరిపాలనార్హతను బడసి యుండలేదట. బ్రిటిషువారి దేశములో కాలిడకపూర్వము స్వరాజ్య చిహ్నములు లేనేలేవట. ఇట్టి గ్రంథ ప్రచారము వలన పాశ్చాత్యదేశములను వంచించి విడదీయుట తప్ప వేరు ప్రయోజనము లేదు. ఇట్టి గ్రంథములు భారతీయులలో వసంతృప్తి నధికము జేయును"

వాతల కేస్

బొంబాయిలో నొక హిందువు తన యిద్దరు భార్యలకు వాతలు పెట్టెను. వారిని అనుమానాస్పదముగ నుండుటచే నట్లు చేసెను. అసంగతి ఈ దివ్యచరిత్రమునకు దేనిండినందువల్ల [illegible] యీ కఠినశిక్షలు [illegible] బొంబాయి ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు యీకేసు విచారించి. అతనికి నూరురూపాయల జుల్మానా గాని లేక నాల్గునెలలు కఠినశిక్ష గాని విధించెను

మట్టి స్నానము

ఎలిజాబెత్ గ్రాస్ అను యీమె వయస్సు మిగుల [illegible] అమెరికాలోని [illegible] యీమె నవల [illegible] యీమె పొందిన పాపములు గలవు అయినప్పటికి యీమె [illegible] గాప్పించును దానికి కారణమేమి యిట్లు చెప్పుచున్నది „నేను బాల్యములో నుండియు [illegible] స్నానములవల్ల నివారింపఁబడిన యనేక రోగముల [illegible] [illegible] మట్టిచికిత్స [illegible] ప్పటికి నాకు మంచి ఆరోగ్యము గల్గి [illegible] నెన్నడు [illegible] సైబీరియాలో నొక గ్రామములోని స్త్రీ [illegible] యిట్టి స్నానము చేయుటవల్ల [illegible] యువ్వనము [illegible]

డి కారంభమయిందని తెలిసి [illegible] నేను [illegible] [illegible] ఎన్నియావ్వనము నిలబెట్టుకొనుటకును దేహ చ్ఛాయ పొందికొనుటకును ప్రయత్నములు చేయ నిచ్చయించి నా శిరస్సుమీదను ముఖముమీదను రెండంగుళముల దట్టముగ మట్టిపట్టి పూసికొని [illegible] అరగంటసేపు „మినరల్ బాత్" చేసి. రెండుగంటలు విశ్రాంతి తీసుకొనుట మొదలుపెట్టితిని. మొదట్లో కొంచెము కొత్త చేసినను, లెక్కచేయక పట్టుదలతో కొనసాగించితిని. కొన్నాళ్లకు నాచర్మములోని విషమంతయు లాగివైచి, నాకు నూతన యవ్వనోత్సాహము గలిగించినది దీనివలన నా దృష్టిమాంద్యము మాయమై కళ్లజోడు అవసరము లేనిది అది వరకున్న లావుతగ్గి, సన్నపడితిని. యీ చికిత్స నమితజవపుక పొందవచ్చును"

రాజాగారి మోసము

పొత్రెసెసరు రామమూర్తిగారు తన బంగారు పతకములను నగలను, మహోత్సాహరాజాగారి సమక్షమున దాచుకొనిరి గాని కొంతకాలమయిన పిదప. రాజాగారానగలను యివ్వ నిరాకరించుటచే పొత్రెసెసరు రామమూర్తిగారు రాజాగారిపై కేసుజేయగా ఆకేసు స్పెషన్సుకు పంపబడి రాజాకు మూడు మాసములు జయిలు ౧౫౦౦ రూపాయల జరిమానాను ప్రాప్తమాయె. రాజాగారు వెంటనే అప్పీలు జేయుటచే యిప్పుడు జామీనుపై నున్నారు

భార్యనుకొట్టి బిడ్డను చంపుట

నెల్లూరునకు ౮ మైళ్ళ దూరములోనున్న పడుగుపాడు అను గ్రామములో నొక మహమ్మదీయుడు తనభార్యను హింసించుచుండెను. ఒకనాడు కోపావేశుడై భార్యను చెట్టుకట్టి యీడ్చి కొట్టుచుండెను. రెండుసంవత్సరముల కుమారుడు తల్లిని కొట్టుచుండగా యేడ్చుచు తల్లిదగ్గరకు వచ్చెను. భార్యపై కోపముచే పిల్లవానిని పైకెత్తి నేలపై గొట్టెను. నాటితలకు పెద్ద దెబ్బతగిలెను. ఆస్పత్రికి గొంపోయెను. కాని అచటనుండి మరణించెను. కుమార్తె మేనత్తవద్దకు చెల్లి చీర కొంగున దాగుకొని ప్రాణములను కాపాడుకొనెను. ఆమహమ్మదీయుడు అరెస్టు చేయబడెను. కొవ్వూరు సబుమేజిస్ట్రేటు గారిచే కేసు విచారణచేయబడుచునది

రావుబహదరు శ్రీ మోంతే గంగరాజు గారి యేనుగ

మదరాసు హైకోర్టువారి తీర్పు

మోంతే గంగరాజుగారివద్ద ౨౦ యేండ్ల వయసుగల ఒక యేనుగ యున్నది ఉత్సవములు పెండ్లి ఊరేగింపులు మున్నగునవి జరిగినప్పుడు యీ ఏనుగను తీసికొని వెళ్ళుచుండిరి. ఆప్రకారము యీ యేనుగ [illegible] [illegible] లో ఊరేగింపుగ యిచ్చిరి [illegible] [illegible] [illegible] క్రింద కేసు చేయగా జిల్లా జడ్జి వారికి శిక్షవేసెను దానిపై ని హైకోర్టుకు అపీలు చేయగ వారు ఆకేసును [illegible] [illegible] [illegible] చెప్పుకలలో [illegible] [illegible] ఆనుపై [illegible] తగిన కొప్పుకలతో [illegible] యజమానిమగు గంగరాజుగారికి [illegible] [illegible] మేజిస్ట్రేటు కోర్టులో కేసుపెట్టిరి ఏనుగకు తగిన కొప్పుకలతో నుంచవలెను లేదా చంపివేయవలెను [illegible] మేజిస్ట్రేటు ఆజ్ఞాపించెను దానిపై గంగరాజుగారు మరల హైకోర్టుకు అపీలు [illegible]

[illegible] యేనుగను వారిద్దరు ఘోరమునుండి అకారణముగ [illegible] పత్రికను సమిత్తము ఏనుగను వెలుపలకు తీసికొనరాదు ఉత్సవములకును ఊరేగింపులకును తీసుకొని రాగూడదు" అని హైకోర్టువారు ఉత్తరువు చేసిరి.

సుభాష చంద్రబోసుగారి ఆరోగ్యము

స్విట్జర్లండు పంపఁజలచుట

సుభాష చంద్రబోసుగారు మాండలె చెరసాలలో నుండగా మొదటిసారి ఊపిరి తిత్తులలో క్షయ క్రిములు కనబడినవి. అవి యిప్పుడు రెండవసారి మరల కనబడెను. [illegible] ఆరోగ్యము చెడిపోయినది అయినను ఒక్కచోట నిర్బంధము చేయుచుండుటవలనే కారణమని కొన్ని ఉత్తర హిందూస్థానమునందు విఖ్యాతమగు నొక డాక్టరుగారి నాయనకు [illegible] „లేచి" ఆయన స్విట్జర్లండు వెళ్ళుటకు [illegible] [illegible] కలుగజేయవలెను" అని పలుగును డాక్టరుగారు [illegible] అని నివేదికను పంపిరి. ఈ నివేదికలోని విషయమును బట్టి మదరాసు దొరతనమువారు ఇండియా దొరతనమువారికి పంపిరి. ఇండియా దొరతనమువారి ఉత్తరువు త్వరలోనే రాగలదని తెలిసినది.

ఆదిద్రావిడులు హిందువులే

పాడిపల్లు, మాలలు చర్మకారులు మొదలైన అంటరాని తెగలవారికొల్లను అరుంధతీయులని పిలువఁబడవలెనని మద్రాసు శాసనసభలో కౌంసిలరు [illegible] [illegible] [illegible] ప్రతిపాదించిరి ప్రభుత్వలో మెంబరు కృష్ణస్వామిఅయ్యరు గారు ప్రభుత్వపక్షమున జవాబొసంగుచు ఒకసంఘము పేరుతో పిలుపఁబడగోరిన అట్లుపిలువ గవర్నమెంటువారి కభ్యంతరము లేదనియు, పూర్వపు విషయముల నన్నింటిని పరిశీలించి, కోరినప్పుడెల్లను మార్చవీలులేదనియు తెలిపిరి పిదపగోపాలస్వామియ్యరుగారు మాట్లాడుచు, యిదివరకు పెరయ పంచమ అని పిలువఁబడెడివారెల్లరు „ఆదిద్రావిడులు" అని పిలువఁబడుచున్నారీతినే కొన్ని తెగలవారిప్పుడు „అరుంధతీయులు" అని పిలువఁబడ గోరుచున్నారనిరి.

గౌ॥ కృష్ణస్వామియ్యరుగారు మాట్లాడుచు వారలను అరుంధతీయులని పిలువఁబడగోరిన, అట్లు వ్యవహరింప గవర్నమెంటువారి కభ్యంతరము లేదనిరి దీనిపై తీర్మానము ఉపసంహరించుకొనఁబడెను

బెంగుళూరులో హిందూమహమ్మదీయ సంఘర్షణము

జమేదారు హైదరలీఖానుగారు తప్పించుట

ఒక హిందూ బాలుడును, ఒక మహమ్మదీయ బాలుడును వాగ్వాదము గావించుకొని పోట్లాడిరి క్రమముగా ఈ పోట్లాట రెండు సంఘముల వారికి పోట్లాటముగా పరిణమించెను రాళ్ళు, లాఠీలు ఇతర ఆయుధములు పట్టుకొని హిందువులును మహమ్మదీయులును గణేశ చెట్టి రోడ్డులో పోరాటమునకు బయలుదేరిరి [illegible] జమేదారు హైదరాలీఖానుగారు రెండు పక్షములకు పోరాటము కలుగకుండ తప్పించిరి చాలమంది పోలీసులను తెచ్చి ఆయన శాంతి నెలకొల్పెను ఒక స్త్రీయు, ముగ్గురు పురుషులును గాయపడిరి ఎవ్వరును అరెస్టు చేయఁబడలేదు [illegible] పోలీసులు కాపలా కాచిరి వైపరీత్యము లేమియు జరుగలేదు

REG No N 45

RegNo.M.2185

గోలకొండ పత్రిక

[illegible] బజారు హైదరాబాదు దక్కను
సంవత్సరము చందా
రు. ౭—౦—౦
అర్ధ ,, ౩—౮—౦
విడి పత్రిక ౦—౧—౬

STAMP

[illegible] printed [illegible] krishn [illegible] Golconda Power Press, Hyderabad [illegible] Balakrishna [illegible]